# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com




## బీజేపీకి గుడ్‌బై చెప్పిన బీహార్ సీఎం..

పాట్నా, ఆగష్టు 9: బీజేపీతో ఉన్న బంధానికి బ్రేక్ వేశారు నితీశ్ కుమార్. బీహార్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సీఎంగా ఉన్న నితీశ్ కుమార్.. బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే కొన్నాళ్ల నుంచి బీజేపీతో సంబంధాలు సరిగా లేని కారణంగా.. ఆ కూటమికి ఇవాళ గుడ్‌బై చెప్పేశారు నితీశ్. బీజేపీ(77)–జేడీయూ(45) కూటమి పాలన బీహార్‌లో ముగిసిపోయింది.

బీజేపీతో తెగదెంపులు చేసుకున్నట్లు జేడీ నేత నితీశ్ తమ ఎమ్మెల్యేలకు చెప్పారు. ఇక ఇవాళ సాయంత్రం 4 గంటలకు సీఎం నితీశ్ కుమార్ ఆ రాష్ట్ర గవర్నర్‌ను కలవనున్నారు. అయితే ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి నితీశ్ కుమార్.. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. నితీశ్ సీఎంగానే కొనసాగనున్నారు.

కొన్ని ఊహాగానాల ప్రకారం ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌కు హోంశాఖ ఇవ్వనున్నారు. నితీశ్‌కు ఆర్జేడీ, కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మద్దతు తెలిపినట్లు స్పష్టమవుతోంది.


హైదరాబాద్ | బుధవారం 10-8-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :29 | సంచిక: 7 | పేజీలు:6 | వెల: రూ.1/-


స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

తెలంగాణ రాష్ట్రం

## చైనాలో మరో కొత్త వైరస్ కలకలం.. జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి!

న్యూఢిల్లి, ఆగష్టు 9:ప్రపంచాన్ని ఇంకా కరోనా మహమ్మారి వెంటాడుతున్నది. దీనికి తోడు మంకీపాక్స్ సైతం పంజా విసురుతున్నది. కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అయిన చైనాలో 'లాంగ్యా హెనిపా' అనే కొత్త వైరస్ వెలుగులోకి వచ్చింది. ఈ వైరస్ 35 మందికి సోకినట్లు తైవాన్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (అఆఅ) తెలిపింది. దీంతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చైనాలోని షాంగ్‌డాంగ్, హెనాన్ ప్రావిన్సుల్లో వైరస్‌ను గుర్తించగా.. అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే, జంతువుల నుంచి మనుషులకు ఇది వ్యాపించి ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

పెంపుడు జంతువుల నమూనాల్లో..

తైవాన్‌కు చెందిన సీడీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చువాంగ్ జెన్ సియాంగ్ మాట్లాడుతూ వైరస్ ఇప్పటివరకు ఒకరి నుంచి మరొకరికి సోకిందనడానికి ఎలాంటి ఆధారాలు దొరకలేదని పేర్కొన్నారు. దీనిపై మరింత పరిశోధనలు జరుగుతున్నాయని, అప్పటివరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పెంపుడు జంతువులపై నిర్వహించిన సెరోలాజికల్ సర్వేలో మేకలు, కుక్కల రక్త నమూనాలను అధికారులు సేకరించి, పరీక్షించారు. దీంతో మేకల్లో 2 శాతం, కుక్కల్లో 5 శాతం వరకు వైరస్ పాజిటివ్ తేలింది. 27శాతం ఎలుకల్లో వైరస్ ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు.

వైరస్ ఎలాను ఎలా గుర్తించారు?.. లక్షణాలు ఏంటంటే..?

తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ఓ వ్యక్తి రక్త నమూనాలు సేకరించి, పరీక్షలు నిర్వహించగా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు పరీక్షలు నిర్వహించగా 35 మందిలో లాంగ్యా హెనిపా వైరస్ పాజిటివ్‌గా తేలింది. అయితే, బాధితులు ఒకరికొకరికి సన్నిహిత సంబంధాలు లేవని, వైరస్ ఇప్పటివరకు ఒకరి నుంచి మరొకరికి సోకిందనడానికి ఎలాంటి ఆధారాలు లేవని సీడీసీ డిప్యూటీ డీజీ పేర్కొన్నారు. వైరస్ సోకిన 26మందిలో రోగులు జ్వరం, అలసట, దగ్గు, ఆకలి లేకపోవడం, కండరాల నొప్పి, వికారం, తలనొప్పి, వాంతులు తదితర లక్షణాలున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గిపోవడంతో పాటు లివర్, కిడ్నీలపై వైఫల్యం చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో.. మరో రెండ్రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్, ఆగష్టు 9:ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఈ వార్షాలు మరో రెండు రోజులు ఇదే పరిస్థితి కొనసాగనుంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీనికి అనుబంధంగా రాజస్థాన్‌లోని జైసల్మేర్ నుంచి ఉత్తర అండమాన్ సముద్రం వరకు ద్రోణి కొనసాగుతున్నట్టు వెల్లడించింది.

వీటి ప్రభావంతో తెలంగాణలో రెండు రోజులపాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హెచ్చరించింది. ఈ మేరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది.

## కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా పెంచండి.. కేంద్రమంత్రికి హరీశ్‌రావు లేఖ

హైదరాబాద్, ఆగష్టు 9:కొవిడ్ టీకాల సరఫరా పెంచాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయకు తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు కోరారు. రాష్ట్రంలో కోవిషీల్డ్ డోసులు కేవలం 2.7 లక్షలు మాత్రమే ఉన్నాయని, ఇవి రెండు రోజులకు సరిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ఈ మేరకు మంగళవారం హరీశ్‌రావుకు కేంద్రమంత్రికి లేఖ రాశారు.

కొవిడ్ వ్యాక్సినేషన్ విషయంలో తెలంగాణ దేశంలోనే ముందంజలో ఉందని, ఫస్ట్ డోస్ వ్యాక్సినేషన్ విషయంలో తెలంగాణ 106శాతం సాధించిందని, రెండో డోస్ వ్యాక్సినేషన్‌లో 104శాతం సాధించామన్నారు. 18 ఏండ్ల వయసు పైబడిన వారికి వాక్సినేషన్‌లోనూ దేశంలోనే తొలి స్థానంలో తెలంగాణ నిలిచిందని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రికాషనరీ డోస్ విషయంలో తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయించిందని చెప్పారు.ప్రస్తుతం రాష్ట్రంలో డిమాండ్ మేరకు ప్రతీ రోజు 3 లక్షల డోస్‌లు ఇవ్వగలిగే సామర్థ్యం ఉన్నప్పటికీ.. వాక్సిన్ కొరతతో రోజుకు కేవలం 1.5 లక్షల డోస్‌లు మాత్రమే ఇవ్వగలుగుతున్నామన్నారు. ప్రస్తుత డిమాండ్ మేరకు మాకు వాక్సిన్ సరఫరా కావడం లేదని, రాష్ట్రంలోని డిమాండ్ మేరకు కేంద్ర ప్రభుత్వం వాక్సిన్ సరఫరా ఎప్పటికప్పుడు పెంచాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కోవిషీల్డ్ డోస్‌లు కేవలం 2.7 లక్షలు మాత్రమే ఉన్నాయని, వెంటనే 50 లక్షల కోవిషీల్డ్ డోస్ వాక్సిన్ రాష్ట్రానికి పంపాలని కోరారు.

## 11న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, ఆగష్టు 9:ఈ నెల 11వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ప్రగతి భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు హాజరు కానున్నారు. కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి అదనపు వనరుల సమీకరణతో పాటు తదితర అంశాలపై చర్చించనున్నారు.

## మహనీయుల స్ఫూర్తిని మరువొద్దు : మంత్రి వేముల



నిజామాబాద్, ఆగష్టు 9: స్వాతంత్ర్య సమరయోధులను పోరాట పటిమను గుర్తుచేసుకునేలా వజ్రోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించడం అభినందనీయమని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

స్వాతంత్ర్య వేడుకలను జిల్లా కేంద్రంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహనీయుల వీరోచిత పోరాటం, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు.

పక్షం రోజుల పాటు కొనసాగిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుక కార్యక్రమాలు ప్రజల్లో జాతీయతా స్ఫూర్తిని పెంపొందిస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్న ఈ వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో ప్రజాస్వామ్య బద్ధంగా తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ముందుకు నడిపించి ప్రత్యేక రాష్ట్రం సాధించారని పేర్కొన్నారు.

ఈ నెల 15న ప్రతి పల్లెలో ప్రతి ఇంటిపై మన త్రివర్ణ పతాకం ఎగరవేయాలని మంత్రి ప్రశాంత్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఆకుల లలిత, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగఫలంతోనే స్వాతంత్ర్యం : మంత్రి తలసాని





హైదరాబాద్, ఆగష్టు 9: ఎంతో మంది మహనీయుల త్యాగఫలంతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నెక్లెస్ రోడ్‌లోని థ్రిల్ సిటీలో జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెలూన్లను ఎగుర వేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న వారిని స్మరించుకున్నారు. దేశానికి లభించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 22వ తేదీ వరకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.

వన మహోత్సవం, ఫ్రీడమ్ రన్, జాతీయ రక్షా బంధన్, ఫైర్ వర్క్స్, హాస్పిటల్స్‌లో పండ్ల పంపిణీ, రంగోళి ఇలా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి20లక్షల మంతికి జాతీయ పతాకాలు పంపిణీ చేస్తుందన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా మంత్రికి జీహెచ్ఎంసీ కమిషన్ మంత్రికి జాతీయ జెండాను అందించారు. అనంతరం ఐ మ్యాక్స్ థియేటర్‌లో గాంధీ చిత్ర ప్రదర్శనను మంత్రి ప్రారంభించి, విద్యార్థులతో కలిసి చిత్రాన్ని వీక్షించారు. ఆయన వెంట ఎఫ్‌డీసీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ఉచితమని పిలవకండి: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, ఆగష్టు 9:దేశ జనాభాలో అధిక శాతం మంది పేదవాళ్లే అని, కేంద్రమైనా లేక రాష్ట్రమైనా.. వారి కోసం సంక్షేమ పథకాలను రూపొందిస్తుందని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కేంద్రం, బీజేపీ అవమానిస్తోందని, వాటిని ఉచితాలుగా చిత్రీకరిస్తున్నట్లు కవిత చెప్పారు. సంక్షేమ పథకాలను ఉచితాలుగా పిలువరాదు అని బీజేపీని కవిత కోరారు. సంక్షేమ పథకాలను ఉచితాలు అనడం పేదల్ని అవమానించడమే అని,ఇటీవల కార్పొరేట్ బ్యాంకులను లూటీ చేసిన వారికి 10 లక్షల కోట్ల రుణాన్ని ఎత్తివేయడం ఉచితం అవుతుందని ఆమె ఆరోపించారు.

పేదల ఆరోగ్యం, వ్యవసాయం, పిల్లల చదువుల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఇవి ఏవీ కూడా ఉచితం కాదు అని కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మద్దతు ఇవ్వాలని, మద్దతు ఇవ్వకున్నా కనీసం స్వేచ్ఛను ఇవ్వాలని, ఎందుకంటే ఆ రాష్ట్రాలు ఆ స్కీమ్‌లను అమలు చేస్తామని కవిత తెలిపారు. ఉచిత స్కీమ్‌లను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర వత్తిడి తెస్తున్న తీరు సరిగా లేదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఇది పేద ప్రజలను ఆదుకోదన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో విషాదం..కరెంట్ షాక్‌తో బాలుడు మృతి

సంగారెడ్డి, ఆగష్టు 9 (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కరెంట్ షాక్‌తో ఓ బాలుడు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన కంగ్టి మండలం నాగూర్ (బీ) గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

గ్రామానికి చెందిన బాలప్ప, నిర్మల కుమారుడు శివ (10) ఉదయం ఇంటి ముందర ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుకుంటున్నాడు. ఒక్కగానొక్క కుమారుడు అకాల మరణంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

## కాలభైరవుడిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి



జనగామ, ఆగష్టు 9: జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో మంగళవారం జరిగిన పలు వేడుకల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. కొడకండ్లలో మహంకాళమ్మ తల్లికి బోన మెత్తారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే కాల బైరవుడిని దర్శించుకున్నారు.

మహిళలతో కలిసి కాటమయ్య గుడి చుట్టూ ప్రదక్షణలు చేశారు. మొహర్రం సందర్భంగా పీరీ ఎత్తారు. మార్కెట్ యార్డు సమీపంలో జెడ్పీటీసీ నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## ఆదివాసీ భవన్‌ను త్వరలోనే ప్రారంభిస్తాం.. మంత్రి కేటీఆర్ ట్వీట్..

హైదరాబాద్, ఆగష్టు 9:తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ట్వీట్ చేశారు. తెలంగాణలోని ఆదివాసీల ఆత్మగౌరవం ప్రతిబింబించేలా బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో నిర్మించిన కుమ్రం భీం ఆదివాసీ భవన్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. జోడేఘాట్‌లో కుమ్రం భీం మ్యూజియంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీం జిల్లా అని నామకరణం చేశామన్నారు. గూడెంలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్ది ఆదివాసీల కళను సీఎం కేసీఆర్ తీర్చారని పేర్కొన్నారు.

## కరోనా కేసులు పెరుగుతున్నాయి-పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం-కేజ్రీవాల్

హైదరాబాద్, ఆగష్టు 9:కరోనా కేసులు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. కోవిడ్ కేసులు పెరిగిపోతున్నాయి. దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. ఏయే చర్యలు తీసుకోవాలన్నది పరిశీలిస్తున్నాం. చాలా వరకు కేసుల్లో లక్షణాలు తక్కువగా ఉంటుండటం వల్ల పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీలో కరోనా కేసులు గణనీయ స్థాయిలో పెరుగుతున్నాయని.. అయితే చాలా కేసుల్లో లక్షణాలు తక్కువగా ఉంటున్నాయని అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. పరిస్థితిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నామనీ, ప్రస్తుతానికి ఆందోళనేదీ అవసరం లేదన్నారు. పరీక్షలు చేసిన ప్రతి ఆరుగురిలో ఒకరికి పాజిటివ్ వచ్చిందని వివరించారు.

### చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం



కం॥ బాలయుతా నేర్పుగ - పరి
పాలన నందించు రాష్ట్రపతిగా జెలగన్
ఘాలాక్షుడు గిరి పించెను
వేలాదిగ వరచయుమును వివిగిరిపై !!

(ఆగష్టు 10 వీ.వీ.గిరి జయంతి..)



–రాధశ్రీ

సెల్: 9494481210

నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం

## ఢిల్లీలో హై అలర్ట్..! భారీగా బలగాల మోహరింపు..

న్యూఢిల్లి, ఆగష్టు 9:దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ దాడులు, అల్లర్లకు పాల్పడే అవకాశాలున్నాయని ఇంటలిజెన్స్ బ్యూరో హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమైన గట్టి భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పదివేల మంది బలగాలను పోలీసులు మోహరించారు. గాలిపటాలు, బెలూన్లు ఎగురవేయకుండా అడ్డుకునేందుకు 400 మంది సైనికులను ప్రత్యేకంగా నియమించారు. ఎర్రకోట, ఢిల్లీ పోలీస్ కమాండోల చుట్టూ ఉన్న ఎత్తయిన భవనాలను స్వాధీనం చేసుకొని.. వాటిపై షూటర్లను మోహరించనున్నారు.

అలాగే ఐబీ హెచ్చరికల నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న రోహింగ్యాల కాలనీలను పర్యవేక్షిస్తున్నారు. ఆగష్టు 15న భూమి నుంచి ఆకాశం వరకు అన్నింటిపై నిఘా వేస్తామని ఢిల్లీ పోలీస్ స్పెషల్ కమిషనర్ దీపేందర్ పాఠక్ పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ వచ్చిన సమాచారం మేరకు.. అన్ని భద్రతా సంస్థల సమన్వయంతో ఎర్రకోట వద్ద సెక్యూరిటీ సర్కిల్‌ను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సారి ఎర్రకోట చుట్టుపక్కల నో ఫ్లయి ంగ్ జోన్ అమలులో ఉంటుందని.. గాలిపటాలు, బెలూన్లు, డ్రోన్లు ఎగురడంపై నిషేధం ఉంటుందన్నారు. అలాగే వెయ్యికిపైగా అత్యాధునిక సీసీకెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.




# ప్రజాస్వామ్య విలువల నిర్వచనాలు మారుతున్నాయా..!

### (ఆజాదీ కా అమృత్ మహోత్సవాల సందర్భంగా)

స్వతంత్ర భారతావని వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్న వేళ ప్రజాస్వామ్యానికి అర్థాలు నాటి నాటికీ మారిపోతున్నాయి. సిద్ధాంతాల కన్న అధికార దాహమే ప్రధానమైంది. మంది మార్బలమే దర్పంగా నిలుస్తోంది. అధికార కుర్చీలే పార్టీలను నిర్ణయిస్తున్నాయి. స్వాతంత్ర్యం పొందిన తొలి ఏండ్లలో 1947 - 1975 వరకు ప్రజాస్వామ్యం ఆదర్శప్రాయంగా వెలుగొందింది. నాటి భారత ప్రజాస్వామ్యాన్ని ప్రపంచ దేశాలు ఆరాదించడానికి క్యూ కట్టడం కన్నాం, అంతర్జాతీయ పత్రికలు ప్రశంసించడం విన్నాం. రెండు శతాబ్దాలకు పైగా వలస పాలనలో నలిగిన భారతం స్వేచ్ఛ వాయువులు పీల్చగానే ఆదర్శ ప్రజాస్వామ్య దేశాన్ని నిర్మించుకోగలిగాం. 1975-77 మధ్య అత్యధిక మెజారిటీ కలిగిన ఇందిరాగాంధీ ప్రభుత్వం విధించిన ఎమర్జన్సీతో ప్రజాస్వామ్య పక్షి రెక్కలు విరగడం చూసాం. నాటి నియంతృత్వ పోకడల అనంతర ఎన్నికల్లో ప్రజలు బ్యాలెట్‌తో నాటి ప్రభుత్వాన్ని తోసిపుచ్చి తిరిగి ప్రజాస్వామ్య పునఃప్రతిష్ట చేయడం శుభపరిణామంగా ఆహ్వానించాం.

### ధనస్వామ్య రాజ్యం:

నాటి నుండి నేటి వరకు ప్రజాస్వామ్య నిర్వచనాలు, పార్టీల సిద్ధాంతాలు మారిపోయాయి. కఱ్ఱ ఉన్న వాడిదే రాజ్యం, ధనం ఉన్నోడిదే అధికారం అనే దుస్థితికి చేరాం. అధికార పక్షానికి ప్రతిపక్షం ఉండకూడదనే దుర్బుద్దులు మె?లిచాయి. గెలిపించిన పార్టీలను వదిలి అధికార పక్షానికి జే కొట్టే గోడ మీది పిల్లుల రాజకీయం నవ్య నాగరికత అయ్యింది. ఓట్లేసి గెలిపించిన ప్రజలు గొర్రెలుగా భావించబడుతున్నారు. ప్రశ్నించాల్సిన మీడియాలు అధికార పక్ష బంధువులుగా మారుతున్నాయి. పార్టీ నాయకులే తమ మీడియా సంస్థలకు యజమానులు అవుతున్నారు. తటస్థ మీడియాల కొండంత కొరత ఏర్పడుతున్నది. ప్రశ్నించే గొంతులను అధికార కత్తి తెగ్గోస్తున్నది. అప్రజాస్వామ్య ఊడలు బలపడుతున్నాయి. ప్రభుత్వ పథకాల్లోని లొసుగులను, అవినీతి రాజ్యమేలడాన్ని వెలెత్తి చూపించాల్సిన మీడియా కనుమరుగవుతున్నది.

### ప్రజాస్వామ్య విలువల పతనం:

భారత ప్రజాస్వామ్యం సక్రమ మార్గాన నడవడం లేదని, అతి ప్రమాదకర స్థితిలో ఉందని 2018లో నలుగురు సుప్రీంకోర్టు జడ్జీలు బాహాటంగా వాపోవడం ఇంకా మరువలేదు. ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ 'అనాలోచితంగా తొందరపడి చేస్తున్న చట్టాల వల్ల మేలు కన్న కీడు అధికంగా జరిగే ప్రమాదం ఉంది' అన్న వ్యాఖ్యలు మన ప్రజాస్వామ్య దుస్థితులకు అద్దం పడుతున్నాయి. చట్టాలు చేసే క్రమంలో పలు దఫాలుగా చర్చలు, అభిప్రాయ సేకరణలు, సుక్ష్మ స్థాయిలో అధ్యయనాలు చేయడానికి బదులు క్షణాల్లో చట్టాలు చేయడం, అమలులో అనర్థాలు/అవినీతి చీడలు బయట పడడం సర్వ సాధారణం అయ్యాయి. ప్రతిపక్షం రోజు రోజుకు పలుచబడుతోంది. గోడ మీది పిల్లుల ఆటలు ప్రామాణికం అవుతున్నాయి. ప్రజలు, పాలకులు, నాయకుల్లో విలువలు అడుగంటాయి. ఓటు కొనే వస్తువుగా మారింది. ధనంతో అధికార కుర్చీల వ్యాపారం మె?దలైంది. పార్టీలు వదలడం అత్యంత తేలికయ్యింది. ప్రజాస్వామ్యం ఏకాకి అవుతోంది. అధికార అవినీతులే డిజిటల్ యుగ పాఠాలు అయ్యాయి.

### ప్రభుత్వ వ్యవస్థలు నిర్వీర్యం:

జాతీయ పార్టీల నుంచి ప్రాంతీయ గల్లీ పార్టీల వరకు ప్రజాస్వామ్య ఆలోచనలు పరిహాసంగా పరిగణించబడుతున్నాయి. ప్రభుత్వ వ్యవస్థలు, ఉన్నతాధికారులు అధికార కుర్చీలకే దండం పెడుతున్నారు. ధన, కండ బలమే ఎన్నికల్లో నిలబడటానికి కనీస అర్హతలు అయ్యాయి. ప్రభుత్వ యంత్రాంగాలు అధినాయకులకు వంత పలుకుతున్నాయి. ప్రశ్నించే పత్రికలు, విలేకరులను హింస పెట్టడంతో పాటు యఫ్ఐఆర్‌లు నమోదు చేయడం అలవాటుగా మారింది. న్యాయస్థానాల జోక్యం మాత్రమే అధికారుల నిర్ణయాలకు కళ్లెం వేస్తున్నాయి. నిష్పక్షపాత జర్నలిస్టులు, ప్రతిపక్ష గొంతులపై పదునైనా కత్తులు నాట్యం చేస్తున్నాయి. పోలీసుల లాఠీలు, యఫ్ఐఆర్‌లు అధికార పక్ష ఆయుధాలుగా మారుతున్నాయి. ఓట్లు అమ్ముకున్న ప్రజలకు ప్రశ్నించే అర్హత లేకుండా పోయింది. సంక్షేమ పథకాలతో ప్రజలను సోమరులుగా మార్చుతున్నారు. ప్రభుత్వ డబ్బులను ప్రజలకే ఉచితంగా పంచుతూ అధికారం నిలబెట్టుకోవాలనే విష ఆలోచనలతో సుస్థిరాభివృద్ధికి చరమగీతం పాడుతున్నారు. పేదరికం, నిరక్షరాస్యతలను ఆసరాగా చేసుకొని పదవులను పదిల పరుచుకుంటున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు బలమైన ప్రతిపక్షం అండ కావాలి. అవినీతిపరుల ఆలోచనలకు అడ్డుకట్టా వేయగల ప్రతిపక్ష గొంతులు స్వేచ్ఛగా పెకలాలి. అధికారులు నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలు అందించాలి. న్యాయస్థానాలు ప్రజాస్వామ్యాలను కాపాడే గొడుగులు కావాలి. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలు స్వతంత్రంగా, స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను ప్రజల ముందుంచాలి. ప్రతిపక్షం బలహీన పడితే అధికార కుర్చీలు విచక్షణను కోల్పోతాయి. మీడియా అధికార పక్షాన చేరితే ప్రజల చేతుల్లోకి చిప్పలు చేరతాయి, అవినీతిపరుల ఇంట్లో కట్టల కుప్పలు పోగవుతాయి. పోలీసులు న్యాయపక్షపాతులుగా మారాలి. తెల్ల దుస్తువులు ధరించిన నాయకుల మనసుల్లో నలుపు ఆలోచనలు అదృశ్యం కావాలి, వారు స్వచ్ఛమైన మానవీయ విలువలతో సేవకులుగా మారాలి. స్వపక్ష మీడియాలతో పౌర హక్కుల గొంతులు మూగబోరాదు. అమృతోత్సవాలు జరుపుకుంటున్న వేళ రేపటి వెలుగుల కోసం నేడు మీడియా, ప్రగతి పక్షపాత ప్రతిపక్షం తమ వంతు బాధ్యతలను నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి, వలుచబడ్డ ప్రజాస్వామ్యానికి ఊపిరులూదాలి.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ అక్రిడి టేషన్ కార్డులు మంజూరు చేస్తాం : జిల్లా కలెక్టర్

**-జిల్లాలో ఇప్పటి వరకూ 309 అక్రిడిటేషన్ కార్డులు మంజూరు**



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 9: (నేటినిజం ప్రతినిధి): 2022 -24 సంవత్సరాలకు గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందజేసే అక్రిడిటేషన్ కార్డులను జిల్లాలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ మంజూరు చేస్తామని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్ లో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. వచ్చిన దరఖాస్తుల జాబితాను జిల్లా పౌర సంబంధాల అధికారి సభ్యులకు కమిటీ ముందు ఉంచారు. జాబితాను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గల కమిటీ సభ్యులు అన్ని కేటగిరిలో నీ అర్హులైన వర్కింగ్ జర్నలిస్ట్ లకు కార్డుల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపారు. ఇంకా కొద్ది మంది అర్హులు మిగిలి ఉన్నారని వారికి కూడ సాధ్యమైనంత త్వరగా కార్డులు మంజూరు చేయాలనీ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరగా సానుకూలంగాడీపీఆర్ స్పందించారు. జిల్లాలో ఇప్పటి వరకూ 309 అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశామని డీపీఆర్వోదశరథంతెలిపారు. సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ మెంబర్ సెక్రెటరీ, డిపిఆర్ఓ మామిండ్ల దశరథం, కమిటీ సభ్యులు సయ్యద్ లాయక్ పాషా, మహమ్మద్ యూసుబ్, రాపెల్లి సంతోష్ కుమార్, కాంభోజ ముత్తయ్య, రాచర్ల లక్ష్మి నారాయణ, గంగు సతీష్ , కనుకుంట్ల సతీష్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఆజాదీకా అమృతోత్సవ్ -టీఎస్ ఆర్టీసీ బంపర్ ఆఫర్స్

హైదరాబాద్, ఆగష్టు 9:ఆగష్టు 15న జన్మించే చిన్నారులందరికి వారికి 12 ఏళ్లు వచ్చే వరకు రాష్ట్రంలోని అన్ని సిటీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించింది తెలంగాణ ఆర్టీసీ. 75 ఏళ్లు పూర్తి చేసుకున్న పెద్ద వయస్కులకు ఈ నెల 15న ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపింది. టీ24 బస్ టికెట్ ను ఆగష్టు 15న రూ.75కు మాత్రమే అమ్ముతామన్నారు. విడి రోజుల్లో ఈ టికెట్ ధర రూ.120 కావటం గమనార్హం. నేటి నుంచే అంటే మంగళవారం నుంచి ఆర్టీసీకి చెందిన అన్ని ప్రాంతాల్లో ప్రతి రోజూ ఉదయం 11 గంటలకు జాతీయ గీతాన్ని అలపిస్తాం. ఆగష్టు 13 నుంచి ఆగష్టు 15 వరకు అన్ని బస్సులకు జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులంతా అమ్రతోత్సవ్ బ్యాడ్జీలతోనే విధులకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఆగష్టు 15న ఆర్టీసీ కార్గోలో ఒక కేజీ పార్సిల్ ను 75 కిలో మీటర్ల పాటు ఉచితంగా రవాణా చేస్తామన్నారు. టాప్ 75 ప్రయాణికులకు ఒక ట్రిప్ టికెట్ ఉచితమని.. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఆగష్టు 15న పుష్పక్ ఎయిర్ పోర్టు సర్వీస్ ను వినియోగించుకునే ప్రయాణికులు 75 శాతం ఛార్జీ చెల్లిస్తే సరిపోతుంది. 75 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్లకు తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రిలో ఆగష్టు 15 నుంచి 22 వరకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు.. 75 ఏళ్ల లోపు వారికి రూ.750లతో వైద్య పరీక్షల ప్యాకేజీని ఏర్పాటు చేశారు. టీటీడీ ప్యాకేజీని వినియోగించుకొని ప్రయాణికులకు ఈ నెల 16 నుంచి 21 వరకు రూ.75 తగ్గిస్తామని పేర్కొన్నారు. ఇలా పలు ఆఫర్లని ప్రకటించింది టిఎస్ ఆర్టీసీ. సజ్జనార్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆర్టీసీని లాభాల బాటలో పయనించేలా పలు ప్రయత్నాలు చేస్తున్నారు.

## నవభారత నిర్మాతకు తీరని అన్యాయం-బొట్ల కార్తిక్ శాఖ జిల్లా అధ్యక్షులు.



ములుగు, ఆగష్టు 9 (నేటినిజం ప్రతినిధి)ఉంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తిక్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తికావస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం "స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల" పేరుతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను దాదాపు 15 రోజులు నిర్వహించ తలపెట్టింది .అయితే ఈ దేశంలో అనిచివేయబడ్డ వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉ మత మైనారిటీలు, మనదేశంలోని స్త్రీల స్వేచ్ఛకై, హక్కులకై, సమానత్వానికై స్త్రీ సాధికారత కోసం అశేష కృషి సల్పి సాధించి వాటిని రాజ్యాంగం ద్వారా అందించి ఇంకా బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చి ప్రపంచంలోనే అత్యద్భుతమైన అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించడం ద్వారా నవభారతాన్ని నిర్మించి ప్రపంచ దేశాలలో విశ్వజ్ఞానిగా కీర్తించబడుతున్న, ప్రతి భారతీయుడు గర్వించదగ్గ మహనీయుడు మహానుభావుడు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రం (ఫోటో) లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ 75 వసంతాల వజ్రోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.

ఇంకా ముఖ్యంగా మనకు మన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించడానికి ఆ రోజుల్లోనే మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో ముందు చూపుతో అద్భుతమైన దార్శనికతతో ఆర్టికల్ (3 )మూడును రాజ్యాంగంలో పొందుపరచడమే అనే విషయాన్ని విస్మరించడం కుట్రపూరితమైన చాలా నీచమైన ,సిగ్గుమాలిన చర్యగా భావిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా అంబేద్కర్ గారి త్యాగాన్ని ఆశయాలను గుర్తించి వారి సిద్ధాంత ఆశయాల సాధనకై నడుము బిగించిన ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ మరియు అగ్రవర్ణ పేదలను అవమానించడమే.. ఇది ఆ మహనీయునికి తీరని అవమానంగా భావిస్తున్నాం.

ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మరియు మత మైనారిటీల ఉన్న కపట ప్రేమకు నిదర్శనమని దీనికి సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొట్టెపాక శ్రీనివాస్ అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు పసలాది ముఖేష్ నియోజకవర్గ నాయకులు ఇంజపెల్లి నవీన్ మండల కన్వీనర్లు జన్ను శ్రీకాంత్,అన్నారపు పవన్ ఇంకా మండల నాయకులు మహేష్ ,అజయ్ అశోక్ ,మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వజ్రోత్సవాలు విజయవంతం చేయాలి



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 9: (నేటినిజం ప్రతినిధి): స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం తరఫున గాంధీ చలన చిత్ర ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా మంగళవారం వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర శివరామకృష్ణ సినిమా థియేటర్లలో అట్టి చలనచిత్రాన్ని వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థిని విద్యార్థులు తిలకించారు.. చలనచిత్ర ప్రదర్శనను వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి రాజన్నసిరిసిల్ల జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధా కిషన్ ,పట్టణ సీఐ ఓ వెంకటేష్ , పట్టణ ఎస్సై చల్లా వెంకట్రాజం మండల విద్యాధికారి బన్నాజి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుండే విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్రం ఎలా వచ్చింది దాని కొరకు ఎంతమంది త్యాగాలు చేశారు దాని ఆవశ్యకత ఏంటి అనే విషయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇలాంటి చలన చిత్ర ప్రదర్శనకు రూపొందించడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు కోడూరి మధుకర్, సి హెచ్. ప్రమీల , రూట్ ఆఫీసర్లు ఆకుల శ్రీనివాస్ ,నగేష్ ,రాజు ,ఎల్లేష్ సంతోషి ,చైతన్య ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ



ములుగు, ఆగష్టు 9 (నేటినిజం ప్రతినిధి)భారతదేశ స్వతంత్ర 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ కార్యాలయం ములుగు నందు గౌరవ జిల్లా కలెక్టర్ ములుగు గారు ముఖ్యఅతిథిగా కలెక్టర్ గారి చే ఇంటింటికి జాతీయ జెండా లు పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో బాజాభజంత్రీలు తో పట్టణంలోని వీధుల లో పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం అయినది ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ గారు గౌరవ ఎంపిపి గారు వార్డు సభ్యులు గ్రామంలోని యువకులు ప్రముఖులు గ్రామ పంచాయతీ సిబ్బంది ఎంపీడీవో గారు ఎం పీ ఓ గారు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

## సంక్షేమంలో ఏపీ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి



తిరుపతి, ఆగష్టు 9: ప్రజా సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎవరూ సాటిలేరని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన మంగళవారం వేశాలమ్మ గుడి వీధి నుంచి 15వ డివిజన్ నందు కార్పొరేటర్ నరసింహ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు తో కలిసి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఆ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికి ఆదర్శమన్నారు.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను వారి ఇంటి గడప వద్దకు చేర్చడమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో పథకాలు అమలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా అని తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నట్లు వెల్లడించారు.. గత ప్రభుత్వం తరహాలో జన్మభూమి కమిటీలు లాంటి సిఫారసులు లేకుండా అర్హులు దరఖాస్తు చేసుకుంటే సకాలంలో పథకాలు ఇంటి వద్దకే అందించడం జరుగుతుందని వివరించారు.. ప్రజలు డ్రైనేజీ సమస్య. కరెంటు పోర్లు మార్చాలని. సమస్యలు తెలియజేయడం జరిగిందని వాటిని సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించేలా చర్యలు చెప్పటం జరుగుతుంది వివరించారు.. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష. కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు. హనుమంతు నాయక్. మాజీ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ . తొండమ నాటి. వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..




## నెల్లూరులో రొట్టెల పండుగ.. పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తులు

అమరావతి, ఆగష్టు 9: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఇవ్వాల్టి (మంగళవారం) నుంచి రొట్టెల పండుగ ప్రారంభం కానుంది. ఈ పండుగకు భక్తులు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉండడంతో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను 2015లో ఏపీ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది.

ఇక.. బారా షహీద్ దర్గా , స్వర్ణాల చెరువు వద్ద ఈ నెల 13 వరకు జరిగే రొట్టెల పండుగలో పాల్గొనేందుకు కులమతాలు, భాష, ప్రాంతీయ భేదాలకు అతీతంగా భక్తులు తరలివస్తారు. తమ కోర్కెలు తీరాలంటూ రొట్టెలను ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకుంటారు. ఈ పండుగకు జాతీయ స్థాయిలోనూ గుర్తింపు ఉంది. ఆ మేరకు ప్రభుత్వం తరఫున ఏర్పాట్లు చేశారు అధికారులు.



సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించి నియోజకవర్గంలో పాదయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే జగ్గారెడ్డి.

## పానీపత్ లో 2జి ఇథెనాల్ ప్లాంటు ను ఆగస్టు 10వ తేదీ నాడు దేశ ప్రజలకు అంకితం చేయనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగస్టు 9:హరియాణా లోని పానీపత్ లో ఏర్పాటు చేసినటువంటి రెండో తరం (2జి) ఇథెనాల్ ప్లాంటు ను ప్రపంచ బయో ఫ్యూయల్ దినం సందర్భం లో, 2022వ సంవత్సరం ఆగస్టు 10వ తేదీ నాడు సాయంత్రం పూట 4 గంటల 30 నిమిషాల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా దేశ ప్రజల కు అంకితం చేయనున్నారు.

దేశం లో బయో ఫ్యూయల్స్ ఉత్పత్తి ని మరియు ఉపయోగాన్ని పెంచడం కోసం ప్రభుత్వం కొన్ని సంవత్సరాల తరబడి తీసుకొంటున్న అనేక చర్యల లో ఈ ప్లాంటు ను అంకితం చేయడం అనేది ఒక భాగం గా ఉంది. శక్తి రంగాన్ని మరింత తక్కువ ఖర్చు తో కూడినది గాను, అందరి కి అందుబాటులో ఉండేది గాను, వనరుల ను ఆదా చేసేది గాను మరియు స్థిరత్వం కలిగింది గాను మార్పు చేసే దిశ లో ప్రధాన మంత్రి చేస్తున్న నిరంతర ప్రయాసల కు అనుగుణం గా ఈ ప్లాంటు ఉంది.

ఇండియన్ ఆయిల్ కార్పొరేశన్ లిమిటెడ్ (ఐఒసిఎల్) ద్వారా 900 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో 2జి ఇథెనాల్ ప్లాంటు ను నిర్మించడం జరిగింది. ఈ ప్లాంటు ను పానీపత్ రిఫైనరీ కి సమీపం లో ఏర్పాటు చేయడమైంది. అత్యధునాతన స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం ఆధారితం అయినటువంటి ఈ ప్రాజెక్టు ఏటా దాదాపు గా 2 లక్షల టన్నుల వరి దుబ్బు ను వినియోగించుకొంటూ సంవత్సరాని కి సుమారు గా 3 కోట్ల లీటర్ ల ఇథెనాల్ ను తయారు చేయడం ద్వారా వ్యర్థాల నుంచి సంపద ను సృష్టించాలి అనేటటువంటి భారతదేశం యొక్క కృషి లో ఒక కొత్త అధ్యాయాన్ని జోడించనుంది.

పంట అవశేషాల ను సంపూర్ణం గా వినియోగించుకోవడం అనేది రైతుల కు సాధికారిత ను కల్పించనుంది. అంతేకాకుండా, వారికి ఒక అదనపు ఆదాయార్జన మార్గాన్ని అందించనుంది. ఈ ప్రాజెక్టు ప్లాంటు నిర్వహణ లో పాల్గొనే వ్యక్తుల కు ప్రత్యక్ష ఉపాధి ని కల్పించడం తో పాటుగా వరి దుబ్బు ను నరికి వేయడం, దానిని నిలవ చేయడం మొదలైన పనుల లో తలమునక లు అయ్యే వారికి పరోక్ష ఉపాధి ని కూడా అందిస్తుంది.

ఈ ప్రాజెక్టు లో ద్రవ పదార్థాల విడుదల అంటూ ఏమీ ఉండదు. వరి గడ్డి పరకల ను మండించి వేయడాన్ని తగ్గించడం ద్వారా, ఈ ప్రాజెక్టు ఒక్కో సంవత్సరం లో దాదాపు గా మూడు లక్షల టన్నుల కు సమానమైనటువంటి బొగ్గు పులుసు వాయువు (కార్బన్ డయాక్సైడ్) కు సమానమైన గ్రీన్ హౌస్ గ్యాసెస్ లో తగ్గింపునకు తోడ్పాటు ను అందించనుంది. అంటే అది దేశం లోని రహదారుల పై ఏటా సుమారు అరవై మూడు వేల కార్ల ను రీప్లేస్ చేయడం తో సమానం అని అర్థం చేసుకోవచ్చన్న మాట.

## ఆగి ఉన్న బస్సును ఢీకొన్న స్కూటీ.. ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



అమరావతి, ఆగష్టు 9: ఏపీలోని గుంటూరు జిల్లాలో యాక్సిడెంట్ జరిగింది. ఆగి ఉన్న బస్సును స్కూటీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు చనిపోగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. గుంటూరుకు చెందిన తల్లి కూతుళ్లు నాగలక్ష్మి, కుమార్తె సాయిలక్ష్మి చిలకలూరిపేట వైపు నుంచి వెళ్తున్నారు. ఎడ్లపాడు నక్కవాగు సమీపంలో వసంత నూనె మిల్లుకు చెందిన కార్మికులను తీసుకెళ్తున్న బస్సు ఆగి ఉంది. నక్కవాగు సమీపంలోని సుబాబుల్ తోట వద్ద హైవేపై బస్సును ఆపి డ్రైవర్ కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాడు.

అదే మార్గంలో స్కూటీపై వెళ్తున్న తల్లికూతుళ్లు బస్సును ఢీకొట్టారు. బస్సు సమీపంలోకి రాగానే రోడ్డుపై దిష్టి కొబ్బరికాయ ఉండడం గమనించారు. దాంతో స్కూటీని సైడు నుంచి తీసుకెళ్లడానికి ప్రయత్నించే క్రమంలో అదుపుతప్పి ఆగి ఉన్న నూలు బస్సు వెనుక భాగంలో ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో సాయి లక్ష్మి అక్కడికక్కడే చనిపోయింది. నాగలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహన సిబ్బంది నాగలక్ష్మిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎడ్లపాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గురువారం ఫ్రీడం రన్

మెదక్, ఆగషు 9: నేటినిజం ప్రతినిధి):జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా తేదీ 11-08-2022 ఉదయం 6:30 గంటలకు మెదక్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (MLA Camp Office నుండి ఫ్రీడం రన్ ప్రారంభమవుతుంది. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు,అధికారులు, యువకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు తెలిపారు.

## భద్రాచలంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం



భద్రాచలం, ఆగష్టు 9: భద్రాచలం పట్టణంలో ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకుని వేడుకలు ఘనంగా జరిగాయి. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద వివిధ ఆదివాసీ సంఘ నాయకులతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండారెడ్డి సంఘ నాయకులు మూరల రమేష్, ఆదివాసీల నాయకులు మానే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ గారి ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్



ములుగు, ఆగష్టు 9 (నేటినిజం ప్రతినిధి)అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ఒక వరమని ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు ములుగు ములుగు మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన యారా సుధాకర్ అనారోగ్యం పాలవ్వగా డబ్బుల కోసం ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ గారిని సంప్రదించగా వారు సహృదయంతో స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి మంజూరు చేయించారు ఇట్టి 60 వేల రూపాయల చెక్కును ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ చేతుల మీదుగా అబ్బాపురం గ్రామంలో లబ్ధిదారునికి అందించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో వైద్యం కోసం డబ్బులు ఖర్చు చేసిన కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉయ్యాల రాజయ్య ఎంపీటీసీ రాధిక కుమారస్వామి పిఎసిఎస్ డైరెక్టర్ సూరం రమేష్ సీనియర్ నాయకుడు ఎర్రబాటి పాపారావు రాసబాబు దాస రాజమౌళి రాజ్ కుమార్ ఓరుగంటి లింగమూర్తి తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ఉచిత సినిమా ప్రదర్శన

కామారెడ్డి జిల్లా 9 ఆగస్టు 22 (నేటి నిజం ప్రతినిధి)స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా రిచర్డ్ అటెన్ తెరకెక్కించిన గాంధీ చిత్రాన్ని విద్యార్థులకు ప్రదర్శించారు. కామారెడ్డి లో పట్టణంలోని 4 థియేటర్లలో ఆదివారం ఉచిత సినిమా ప్రదర్శన నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులను బస్సులలో థియేటర్ల వద్దకు తీసుకువచ్చి సినిమాను చూపించారు. ప్రియా ఏషియన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించి, సినిమా చూడడానికి వచ్చిన విద్యార్థుల వివరాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 10 థియేటర్లలో మహాత్మ గాంధీ మీద రూపొందించిన గాంధీ చిత్రాన్ని ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట పదిహేను నిమిషాల వరకు చిత్రాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఇన్చార్జ్ ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో శీను, తహసిల్దార్ ప్రేమ్ కుమార్, మండల విద్యాధికారి ఎల్లయ్య పాల్గొన్నారు.



## రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయండి: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఆగష్టు 9:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టానికి సంబంధించిన హామీల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని గౌరవ భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు సూచించారు. ఇందుకోసం అధికారులు వ్యక్తిగతంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్న, ప్రతిపాదిత ప్రాంతాలకు వెళ్లడం ద్వారానే పనులు వేగం పుంజుకుంటాయని ఆయన సూచించారు.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన ప్రాజెక్టుల తాజా స్థితి గురించి తెలుసుకుంటూ మార్గదర్శనం చేస్తున్న ఉపరాష్ట్రపతి గతవారం, సంస్కృతి, పర్యాటక శాఖలకు సంబంధించిన కార్యక్రమాల పురోగతి గురించి కేంద్ర సాంస్కృతి, పర్యాటక శాఖల మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డితో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు ఇవాళ ఉపరాష్ట్రపతికి.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో తెలియజేశారు.

కాకినాడ సీ-ఫ్రంట్ లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, నెల్లూరు-పులికాట్-ఉబ్బలమడుగు ఎాటం ఎ.ాల్స - నేలపట్టు-కొత్తకూడూరు-మైపాడు-రామతీర్థం-ఇస్కపల్లి ప్రాజెక్టుతోపాటుగా కోస్టల్ సర్క్యూట్, బుద్ధిస్ట్ సర్క్యూట్, గుంటూరు, అమరావతి నగరాల్లో పర్యాటక అభివృద్ధి, శ్రీశైలం, అన్నవరం, సింహాచల దేవాలయాల అభివృద్ధి, నెల్లూరులోని వేదగిరి నరసింహ స్వామి దేవాలయం, అరకు-విశాఖపట్టణం విస్టాడోమ్ (రైల్వే) ప్రాజెక్టు, తిరుపతి రైల్వేస్టేషన్ అభివృద్ధి, పుట్టపర్తిలో సౌండ్ లైట్ షో తోపాటుగా.. ఉడాన్ పథకంలో భాగంగా విశాఖపట్టణం-రాజమండ్రి, హైదరాబాద్-విద్యానగర్ (హంపి) రూట్ల పురోగతితోపాటుగా ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణకు సంబంధించిన పనుల పురోగతిని కూలంకషంగా వివరించారు.

వీటన్నింటినీ సావధానంగా తెలుసుకున్న ఉపరాష్ట్రపతి, ఈ కార్యక్రమాలన్నింటినీ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలు జరుగుతున్న ప్రాంతాల్లో అధికారుల క్షేత్రస్థాయిలో సందర్శించడం ద్వారా కార్యక్రమాలను మరింత వేగవంతం అవుతాయని, ఈ అంశాలను అధికారులు గమనించాలని ఉపరాష్ట్రపతి సూచించారు. ఆయా ప్రాజెక్టుల విషయంలో తనకున్న సమాచారాన్ని, అనుభవాన్ని ఉపరాష్ట్రపతి అధికారులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, సాంస్కృతిక, పర్యాటక మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాలను ఇంటింటికి పంపిణీ చేసిన మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట, ఆగష్టు 9: స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సిద్దిపేట జిల్లా ములుగు గ్రామంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. మంత్రి స్వయంగా ఇంటింటికి తిరిగి జెండా ప్రాముఖ్యతను వివరించారు.

జాతీయ జెండాను ఆగస్టు 15న ఇంటిపై ఎగరేయాలని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పాటిల్, గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ పతాక ఆవిష్కరణలో నియమనిబంధనలు పాటించాలి

### ప్రతి ఒక్కరూ అన్ని జాగ్రత్తలు తీసుకొని పతాకావిష్కరణ చేయాలి
### జాతీయ జెండాను అగౌరవపరిస్తే కఠిన చర్యలు తప్పవు
### -మెదక్ జిల్లా కలెక్టర్ హరీశ్

మెదక్, ఆగషు 9: నేటినిజం ప్రతినిధి):జాతీయం పతాకాన్ని ఆవిష్కరించే సమయంలో ప్రతి ఒక్కరూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని జెండాను ఎగురవేసే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అవసరమైన నిబంధనలు తప్పకుండా పాటించాలని మెదక్ జిల్లా కలెక్టర్ హరీశ్ తెలిపారు. మంగళవారం జాతీయ పతాకావిష్కరణకు సంబంధించి నియమనిబంధనలను ప్రకటన విడుదల చేశారు. భారతీయ చట్టం ప్రకారం జెండాను ఎల్లప్పుడూ గౌరవం, విధేయతో చూడాలని పేర్కొన్నారు. జెండాను ఆవిష్కరించే సమయంలోనూ, అవనతనం (దించే సమయంలో) చేసేటప్పుడు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయంలో జరిగేలా చూడాలన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసే క్రమంలో వడిగా (వేగంగా) ఎగురవేయాలని... దించే సమయంలో నెమ్మదిగా దించాల్సి ఉంటుందన్నారు. జాతీయ పతాకాన్ని వేరే జెండాలతో కలిపి ఎగరవేయాల్సి వస్తే అన్ని జెండాల కంటే ఎక్కువ ఎత్తులో జాతీయ జెండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని... ప్రదర్శనలో మిగిలిన జెండాలకంటే జాతీయపతాకాన్ని అన్నింటికంటే మధ్యలో ఒకడుగు ముందు ఉంచాలని కలెక్టర్ హరీశ్ సూచించారు. జెండా ఎప్పుడూ నిటారుగానే ఉండాలని పేర్కొన్నారు. అలాగే కాషాయం రంగు పైన మధ్యలో తెలుపు కింది భాగం ఆకుపచ్చ రంగులో ఉండేలా జాతీయ జెండాను ఎగురవేసే ముందే చూసుకోవాలని అన్నారు. దీంతో పాటు జాతీయ పతాకాన్ని కిందకు వంచరాదని... జెండాను నేల మీద కానీ, నీటిమీద పడకుండా చూడాలని పేర్కొన్నారు. జెండాపై ఎలాంటి రాతలుగాని, ప్రింటింగ్ ఉండవద్దని, జెండాను విగ్రహాల మీద, వేరే ఇతర వస్తువుల మీద కప్పకూడదని ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ హరీశ్ తెలిపారు. జాతీయ పతాకాన్ని ఉద్దేశపూర్వకంగా తలకిందులుగా చేయడం, దేనిలోనైనా ముంచడం, కింద ఉంచడం చేయరాదని తెలిపారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించేందుకు ముందుగా అందులో పువ్వులు తప్ప ఎలాంటి వేరే వస్తువులు ఉంచవద్దని, జెండా మీద రాతలు నిషేదమన్నారు. జాతీయ పతాకావిష్కరణకు సంబంధించి కానీ, జెండా విషయంలో కానీ ఏమాత్రం నిబంధనలు అతిక్రమించినా చట్టప్రకారం చర్యలు ఉంటాయని దీనిని దృష్టిలో ఉంచుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్? ఘనంగా నిర్వహించాలనే సంకల్పించారని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని... జెండాను అగౌరవపరిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హరీశ్ తెలిపారు.

## నాగార్జునసాగర్ పోటెత్తిన వరద 575.80 అడుగులకు చేరిన నీటిమట్టం

న్యూఢిల్లి, ఆగష్టు 9:దేశంలోని ఈ-వేస్ట్ రీసైక్లింగ్ రంగాన్ని అధికారికంగా మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ఈ-వేస్ట్ (నిర్వహణ) రూల్స్, 2016 రీసైక్లింగ్ యూనిట్ల తప్పనిసరి రిజిస్ట్రేషన్ కోసం అందిస్తోంది. ఈ-వేస్ట్ ప్రాసెసింగ్ కోసం మార్గదర్శకాలు/స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీ)ను సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) జారీ చేసింది. సిపిసిబి మరియు రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు (ఎస్పిసిబిలు) యూనిట్లను పర్యవేక్షిస్తున్నాయి. మరియు ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయంతో రీసైక్లింగ్ పరిశ్రమను ప్రధాన స్రవంతి మరియు ఆధునీకరించడానికి అవసరమైన చర్యలు తీసుకోబడ్డాయి.

ఈ-వేస్ట్ (నిర్వహణ) నియమాలు, 2016 ఈ-వ్యర్థాలను నిర్మూలించడం మరియు రీసైక్లింగ్ చేయడంలో పాల్గొన్న కార్మికుల గుర్తింపు మరియు నమోదు, నైపుణ్యాభివృద్ధి, పర్యవేక్షణ మరియు భద్రత మరియు ఆరోగ్యాన్ని నిర్ధారించడం కోసం కూడా అందిస్తున్నాయి.

ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారం, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాల (ఈఈఈ) తయారీలో ప్రమాదకర పదార్థాలను తగ్గించడానికి సదుపాయం అందించబడింది. ఈఈఈకు సంబంధించిన ప్రతి సంస్థ మరియు వాటి భాగాలు తమ ఉత్పత్తులలో గరిష్ఠంగా సూచించిన సాంద్రత కంటే సీసం, పాదరసం మరియు ఇతర ప్రమాదకర పదార్థాలను కలిగి ఉండకుండా చూసుకోవాలని ఇది ఆదేశిస్తుంది.

పర్యావరణం, అటవీ ఐ వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

## గాంధీజి సినిమా ప్రదర్శనను పిల్లలతో కలిసి వీక్షించిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



ఖమ్మం, ఆగష్టు 9 (నేటినిజం ప్రతినిధి): స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల వేడుకలలో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లిలో బాలాజీ థియేటర్ నందు బడి పిల్లల కోసం ఉచితంగా వేసిన గాంధీజి సినిమా ప్రదర్శనను పిల్లలతో కలిసి గాంధీ సినిమాను చూశారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్రంలోని 563 స్క్రీన్లలో గాంధీజీ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇందులో భాగంగా సత్తుపల్లిలో బాలాజీ థియోటర్ గాంధీజీ చిత్రాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పిల్లలతో కలసి వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ? దేశభక్తి పెంచేందుకు సీఎం కేసీఆర్ ఈ గాంధీజీ చిత్రాన్ని అందరికీ ఉచితంగా చూపిస్తున్నారన్నారు. సినీ పరిశ్రమతో కలిసి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. పిల్లలు ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. స్వాతంత్ర్యం తెచ్చిన వీరులను స్మరించుకోవాలని అన్నారు. తెలంగాణలో 15 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సినిమా వీక్షించిన అనంతరం పిల్లలతో మాట్లాడి స్వతంత్ర భారతావని కోసం స్వాతంత్ర సమరయోధులు పోరాటాలను, త్యాగ ఫలాలను అర్థం చేసుకోనీ స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరికి తెలపాలని చిన్నారులకు తెలిపారు.

## ఈ-వ్యర్థాల రీసైక్లింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 9:దేశంలోని ఈ-వేస్ట్ రీసైక్లింగ్ రంగాన్ని అధికారికంగా మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ఈ-వేస్ట్ (నిర్వహణ) రూల్స్, 2016 రీసైక్లింగ్ యూనిట్ల తప్పనిసరి రిజిస్ట్రేషన్ కోసం అందిస్తోంది. ఈ-వేస్ట్ ప్రాసెసింగ్ కోసం మార్గదర్శకాలు/స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీ)ను సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) జారీ చేసింది. సిపిసిబి మరియు రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు (ఎస్పిసిబిలు) యూనిట్లను పర్యవేక్షిస్తున్నాయి. మరియు ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయంతో రీసైక్లింగ్ పరిశ్రమను ప్రధాన స్రవంతి మరియు ఆధునీకరించడానికి అవసరమైన చర్యలు తీసుకోబడ్డాయి.

ఈ-వేస్ట్ (నిర్వహణ) నియమాలు, 2016 ఈ-వ్యర్థాలను నిర్మూలించడం మరియు రీసైక్లింగ్ చేయడంలో పాల్గొన్న కార్మికుల గుర్తింపు మరియు నమోదు, నైపుణ్యాభివృద్ధి, పర్యవేక్షణ మరియు భద్రత మరియు ఆరోగ్యాన్ని నిర్ధారించడం కోసం కూడా అందిస్తున్నాయి.

ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారం, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాల (ఈఈఈ) తయారీలో ప్రమాదకర పదార్థాలను తగ్గించడానికి సదుపాయం అందించబడింది. ఈఈఈకు సంబంధించిన ప్రతి సంస్థ మరియు వాటి భాగాలు తమ ఉత్పత్తులలో గరిష్ఠంగా సూచించిన సాంద్రత కంటే సీసం, పాదరసం మరియు ఇతర ప్రమాదకర పదార్థాలను కలిగి ఉండకుండా చూసుకోవాలని ఇది ఆదేశిస్తుంది.

పర్యావరణం, అటవీ ఐ వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

## ఘనంగా అజాదీ కా అమృత్ మహోత్సవం..



అమరావతి, ఆగష్టు 9: ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా కర్నూల్ అవుట్ డోర్ స్టేడియం నుంచి జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది స్కేటింగ్ క్రీడాకారులతో త్రివర్ణ పతాకాలను చేత బోని కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని రాష్ట్ర స్కేటింగ్ సంఘం కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ అవినాష్ రెడ్డి జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు.

## ఇంటింటికి జెండా పంపిణీ కార్యక్రమం

ఖమ్మం, ఆగష్టు 9 (నేటినిజం ప్రతినిధి): భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఘర్ ఘర్ కో జండా (ఇంటింటికి జెండా) పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వద్ద ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, ఎన్. మధుసూదన్, మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, డిఆర్వో శిరీష, డీఆర్డీవో విద్యాచందన, అధికారులు.

### - సినిమా దియేటర్లను సందర్శించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజల హృదయాలలో దేశభక్తి భావనను ప్రేరేపించడం, జాతీయ జెండా గురించి అందరిలో అవగాహనను ప్రోత్సహించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వాతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ' ఉత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వున్న సినిమా దియేటర్లలో విద్యార్థులు వీక్షించడానికి

మార్నింగ్ షో గాంధీ సినిమా ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, నగర మేయర్, సూడా చైర్మన్, జెడ్పీ చైర్మన్, అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, ఎన్. మధుసూదన్, మునిసిపల్ కమిషనర్, డిప్యూటీ మేయర్, డిఆర్వో, డీఆర్డీవో, ఇతర అధికారులు దియేటర్ల ను సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. సాయిరాం దియేటర్ లో విద్యార్థులతో కలసి గాంధీ సినిమా వీక్షించారు.



## మహేష్ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

**– మృతుడి అంత్యక్రియల నిమిత్తం మంత్రి 10వేల రూపాయిల ఆర్థిక సాయం**
**– మహేష్ కుటుంబానికి నగదును అందజేసిన పి ఏ రవికిరణ్**

ఖమ్మం, ఆగష్టు 9 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం పాపటపల్లిలోని నల్లవాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చేందిన ఆయిలపొంగు మహేష్ (26) మృతి పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు.

మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం మంత్రి పిఏ సిహెచ్. రవికిరణ్ పాపటపల్లి గ్రామంలోని రైల్వే కాలనీ నందు మహేష్ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

యువకుడు మహేష్ ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధకరమని కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

మహేష్ అంత్యక్రియల నిమిత్తం మంత్రి ఆర్థిక సాయం నగదును వారి కుటుంబానికి అందజేశారు.

పరామర్శించిన వారిలో నాయకులు కుర్రా భాస్కర్ రావు, మందడపు నరసింహారావు, మందడపు సుధాకర్, పిన్ని కోటేశ్వరరావు, సైదులు, వెంకటనారాయణ, లక్ష్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

## మునుగోడులో రాజగోపాల్ రెడ్డి మునగడం ఖాయం.. గుత్తా



హైదరాబాద్, ఆగష్టు 9:తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి మునగడం ఖాయమన్నారు. అభ్యర్థి విషయంలో సీఎం కేసీఆర్ అన్నీ ఆలోచించి నిర్ణయం తీసుకుంటారన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారన్నారు. ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుందన్నారు. తిండి ఎక్కువై రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారన్నారు. ఉన్నదాని కంటే ఎక్కువ ఊహించుకోవడం కోమటిరెడ్డి బ్రదర్స్ కు మొదటి నుంచి అలవాటేనన్నారు.

## ఈ నెల 13న జరిగే మెగాలోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి-పట్టణ సీఐ వెంకటేష్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 9: (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 13 వ తేదీ శనివారం నిర్వహించే మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణ, అర్బన్ మండల కక్షిదారులు సద్వినియోగం చేసుకొని, సమస్యను పరిష్కరించుకోవాలని పట్టణ సీఐ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకటేష్ మాట్లాడుతూ

కక్షిదారులు రాజీకి ఆమోదయోగ్యమైన క్రిమినల్, సివిల్, వివాహ,కుటుంబాల తగాదాలు, రోడ్డు ప్రమాదాలు, చిట్ ఫండ్స్, ఎలక్ట్రిసిటీ, ట్రాఫిక్ కేసులు ఇతర కేసులపై లోక్అదాలత్ వేదిక ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ విముక్తి చెందాలంటే రాజీ మార్గం ఎన్నుకోవాల్సిదేనని తెలిపారు. కక్షిదారులు రాజీని కుదుర్చుకొని మండలంలో నేర రాహిత మండలంగా తీర్చిదిద్దాలని మండల ప్రజలకు సీఐ వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.


ఆహ్వానం

మంజీరా రచయితల సంఘం & తెలుగుశాఖ , ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్ధిపేట నిర్వహణలో

శ్రీ టేకులపల్లి గోపాల్ రెడ్డి గారు రచించిన

జీవన స్రవంతి

( అంధుని ఆత్మకథాత్మక నవల )

పుస్తకావిష్కరణ సభ

వేదిక : కాన్ఫరెన్స్ హాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్ధిపేట

తేది : 13/08/2022 శనివారం

సమయం : మధ్యాహ్నం 2 గంటలకు





అధ్యక్షులు

డాక్టర్ జి. పాపయ్య

విశ్రాంత ప్రిన్సిపాల్

ముఖ్య అతిథి & ఆవిష్కర్త

డాక్టర్ నందిని సిధా రెడ్డి

తొలి అధ్యక్షులు , తెలంగాణ సాహిత్య అకాడమి

నవల సమీక్ష

డాక్టర్ నాళేశ్వరం శంకరం

అధ్యక్షులు, తెరసం

డాక్టర్ గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి

తెలుగు సహాఆచార్యులు , తెలంగాణ విశ్వవిద్యాలయం

ఆత్మీయ అతిథులు

డాక్టర్ సి.హెచ్ ప్రసాద్ , ప్రిన్సిపాల్

కొమురవెల్లి అంజయ్య , సీనియర్ జర్నలిస్ట్

కందుకూరి శ్రీరాములు , అధ్యక్షులు , తెరసం జంటనగరాలు

శ్రీమతి ధూళిపాళ అరుణ , తెలుగు అధ్యాపకురాలు

కే రంగాచారి , అధ్యక్షుడు మరసం


## తెలుగు స్వాతంత్ర్య సమర యోధుల ఛాయా చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్

న్యూఢిల్లీ, ఆగష్టు 9:తెలుగు స్వాతంత్ర్య సమర యోధుల ఛాయా చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్'ఇంటింటా మువ్వెన్నెల జెండా' ఉత్సవాలలో భాగంగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ, తెలంగాణ విభాగం హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియంలో తెలుగు స్వాతంత్ర్య సమర యోధుల ఛాయా చిత్ర ప్రదర్శన ఏర్పాటుచేసింది. ఈ ఛాయాచిత్ర ప్రదర్శనను తెలంగాణ రాష్ట్ర గవర్నరు గౌరవనీయులు డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ప్రారంభించారు. ఈ ఛాయా చిత్ర ప్రదర్శనలో ఇంటింటా మువ్వెన్నెల జెండాతోపాటు తెలుగు స్వాతంత్ర్య సమరయోధులు, ముఖ్యంగా అజ్ఞాత స్వాతంత్ర్య వీరుల గురించి పరిచయం చేశారు.

ఈ ఛాయా చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య అమృత మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. మన దేశభక్తికి ప్రతీకగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 13 నుంచి 15 వరకు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని తెలంగాణ ప్రజలకు గవర్నర్ పిలుపునిచ్చారు.

75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను మనం ఎంతో గర్వంగా, గౌరవంగా, ఆనందంగా జరుపుకోవాలని, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం మనది, అందుకు గర్వపడాలని గవర్నర్ అన్నారు. స్వాతంత్ర్య పోరాటాన్ని, తెలుగు స్వాతంత్ర్య సమరయోధులు, ముఖ్యంగా అజ్ఞాత స్వాతంత్ర్య వీరులను స్మరించుకోవడం ఈ సమయం లో అవసరమని, యువత చదువుతో పాటు దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన యోధుల చరిత్ర గురించి కూడా తెలుసుకోవడం అవసరమని , ఈ చాయాచిత్ర ప్రదర్శనను సందర్శించి, ప్రేరణ పొందాలని, మన స్వాతంత్ర్య పోరాటం గురించి తెలుసుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని ఆమె అన్నారు. దాదాపు 40 పానెల్లతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసిన కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ను ఈ సందర్భంగా గవర్నర్ అభినందించారు.

ఇంటింటా మువ్వెన్నల జెండా (హర్ ఘర్ తిరంగా ) ఉద్యమాన్ని బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ఈ ఏడాది స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో ఇంటింటా మువ్వెన్నల జెండా ఉద్యమాన్ని బలోపేతం చేయాలి. ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఒక్కరూ మీ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరేయాలి. ఈ ఉద్యమం జాతీయపతాకంతో మన అనుబంధాన్ని మరింత బోలపేతం చేస్తుంది". అని గవర్నర్ అన్నారు.

75 ఏళ్ల స్వతంత్ర భారత దేశ మహోజ్వల ఘట్టం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవ తీసుకొని 2021 మార్చి 12న స్వాతంత్ర్య అమృత మహోత్సవం(ఆజాదీ కా అమృత్ మహోత్సవ్) ప్రారంభించారు. అమృత మహోత్సవం ఆరంభం నుంచి భారతదేశ సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. దేశ ప్రజలంతా త్రివర్ణ పతాకాన్ని ఇంటికి తెచ్చుకొని దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన తమ ఇంటిపై ఎగరేసేలా ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఇంటింటా మువ్వెన్నల జెండా కార్యక్రమాన్ని ప్రకటించారు.

"75 ఏళ్ల స్వాతంత్ర్య సందర్భంగా జాతి మొత్తం సమిష్టిగా త్రివర్ణ పతాకాన్ని తమ ఇంటికి తెచ్చుకోవడం అంటే త్రివర్ణ పతాకంతో వ్యక్తిగత అనుబంధానికి చిహ్నంగానే కాకుండా జాతి నిర్మాణం పట్ల మన నిబద్ధతకు ప్రతిరూపంగా నిలుస్తుంది." పౌరులంతా తమ ఇళ్ల నుంచి త్రివర్ణ పతాకాన్ని ఎగరేయాలని, సామాజిక మాధ్యమాలలో తమ ప్రదర్శన చిత్రం( ప్రొఫైల్ పిక్) గా తిరంగా చిత్రంగా మార్చాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన 91వ మన్ కీ బాత్ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి రోజు ఆగస్టు 2న ఈ ప్రచార కార్యక్రమం ప్రారంభమైంది.

శ్రీ ఎస్. వెంకటేశ్వర్ డైరెక్టర్ జనరల్ (సౌత్ జోన్), శ్రీమతి. రంజనా దేవ్ శర్మ అదనపు డైరెక్టర్ జనరల్ (సిబిసి – న్యూఢిల్లీ), డా. ఎ. నాగేందర్ రెడ్డి, డైరెక్టర్, సాలార్ జంగ్ మ్యూజియం, శ్రీమతి. శృతి పాటిల్. డైరెక్టర్, పిఐబి ఒ సిబిసి, డాక్టర్ మానస్ కృష్ణకాంత్, డిప్యూటీ.డైరెక్టర్, పిఐబి, ఐ. హరిబాబు, అసిస్టెంట్ డైరెక్టర్, సిబిసి, ఇతర ఉన్నతాధికారులు పత్రికా సమాచార కార్యాలయం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## తెలంగాణలో మానవీయ పాలన కొనసాగుతున్నది : మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి, ఆగష్టు 9: తెలంగాణ రాష్ట్రంలో మానవీయం పాలన కొనసాగుతున్నదని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ , ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కల్యాణ లక్ష్మి రాకతో తెలంగాణలో బాల్య వివాహాలు ఆగిపోయాయన్నారు.

కేసీఆర్ పెట్టిన ప్రతి పథకం తాత్కాలిక ప్రయోజనాల కోసం కాదు. దీర్ఘకాలిక లక్ష్యాలు దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసినవేనన్నారు. సంప్రదాయం పేరుతో ఎన్నో ఏండ్లుగా కొనసాగుతున్న బాల్య వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో అడ్డుకట్ట వేసినట్లయిందన్నారు.

ఇతర రాష్ట్రాలు ఈ పథకాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం లబ్దిదారులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఐకమత్యం పెంపొందించాలనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## భారతదేశ స్వతంత్ర స్ఫూర్తిని చాటిచెప్పేలా గ్రామగ్రామాన కలెక్టర్ కృష్ణ ఆదిత్య గారు మరియు శ్రీమతి శ్రీదేవి సుధీర్ యాదవ్ గారు ప్రారంభించారు



ములుగు, ఆగష్టు 9 (నేటినిజం ప్రతినిధి) భారతదేశ స్వతంత్ర 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలు ములుగు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గౌరవ ములుగు జిల్లా కలెక్టర్ గారు వీరితో పాటు ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ గారు ముఖ్యఅతిథిగా కలెక్టర్ గారి చే ఇంటింటికీ జాతీయ జెండాను పంపిణి కార్యక్రమంలో పండుగ వాతావరణంలో బాజాభజంత్రీలతో పట్టణం లోనీ వీధులలో పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీపీ గారు మరియు ఎంపీడీవో ఏక్బాల్ గారు, ఎంపీవో హనుమంత్ గారు, ఈవో మహేందర్ గారు సర్పంచ్ గారు,వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్లు గ్రామంలో యువకులు ప్రముఖులు గ్రామ పంచాయతీ సిబ్బంది వీరితో పాటు మెరుగు సంతోష్ గారు,అజారుద్దీన్ గారు, ఎనగందుల వెంకటేష్ గారు, మెరుగు నగేష్ గారు, వసీం అక్రమ్ గారు, ఓజ్జల కుమార్ గారు, ఓదెల శరత్ గారు, బొంతల వేణు గారు, కవ్వంపల్లి బాబు గారు, గుండాల నరసయ్య గారు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**-ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్**



ములుగు, ఆగష్టు 9 (నేటినిజం ప్రతినిధి)ఈ రోజు ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ములుగు గట్టమ్మ సమీపం వద్ద జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా ఆఓఊా డా,, అల్లేనీ అప్పయ్య గారు మాట్లాడుతూ 1982 ఆగష్టు 09 న జెనివాలో అడవి వనరుల హక్కులకు సంబంధించిన సమావేశం జరిగిందని అన్నారు .ఈ సమావేశంలో దాదాపు 140 దేశాలు పాల్గొని ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవంను నిర్వహించాలని 1994 ఐక్యారాజ్యా సమితి ప్రకటించిందని అన్నారు. ఈ దినోత్సవం సందర్భంగా ఆదివాసుల హక్కుల గురించి అవగాహన పరిచి ఆదివాసులలో చైతన్యాన్ని పెంపొందించాలి అని అన్నారు . ఆర్థికంగాను బలపడి ,రాజకీయాల్లో ను , విధ్యలోను మెరుగుపడే విధంగా అడుగులు వెయ్యలని అన్నారు .మన పూర్వీకులు భూమికోసం స్వేచ్ఛా స్వతంత్రాల కోసం,హక్కులకోసం పోరాడిన రాజ్ గోండు ,బిర్సా ముండా రాణి , దుర్గవతి కొమురం భీం ,మద్దిరాం చందు , సోయం గంగులు ,గంటం వీర , మల్లు దొరా , మహామహులెందరో బ్రిటిష్ వారితో , నిజాం రాజులతో పోరాటాలు చేసి హక్కుల ను సాధించుకోవడం జరిగింది .కానీ ఈ హక్కులు అమలు చేయకుండా అభివృద్ధికి ఆటంకంగా మారాయి .ఆదివాసుల కు అందాల్సిన ఫలాలు అయినా విద్యా, ఉద్యోగా , సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో వెనకబడి అభివృద్ధికి ఆమడ ధూరంలో నెట్టివేయబడుచున్నాము. 1/70 చట్టం ,పేసా చట్టం అడవి హక్కుల చట్టాలు అమలు చేయకుండా వాటిని పలుసార్లు సవరిస్తూ ఆదివాసీల హక్కులకు భంగం కల్పిస్తూ ,పొడుభూములకు హక్కుపత్రాలు ఇవ్వకుండా నిర్బంధాలు కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారు .తద్వారా ఆదివాసీ బతుకులు మరింత దిగజారాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సదయ్య ,ఆకుల మోగిలి ,అరిగెల సమ్మయ్య ,ఆకుల పుల్లయ్య , ఆదివాసీ నాయకపోడ్ రాష్ట్ర మహిళ కార్యదర్శి గంటమోరి భాగ్యలక్ష్మి , జిల్లా మహిళ కార్యదర్శి అరిగెలా సుమతి , జిల్లా కోశాధికారి అరిగెలా రమేష్ , జిల్లా నాయకులు సంకుర్తుల కళ్యాణ్ చిర్రా మహేందర్ , మండపు నరేష్ అచ్చ రాజు ,ఆకుల రాజు ,చిర్ర ముత్తేష్ ,అరిగెల పూర్ణచందర్ , ఆకుల రఘు ,కొత్త రవి , కొత్త రవీందర్ ,కొత్త వెంకటేష్ , అరిగెలా రవీందర్ , తైసేని రాజు , తదితరులు పాల్గోన్నారు

## భద్రాచలం వద్ద మళ్లీ పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

హైదరాబాద్, ఆగష్టు 9:తెలంగాణలో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నంది. ఇప్పటికే నాలుగు రోజులుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కుస్తున్నాయి. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మరోసారి పెరుగుతున్నది. గంట గంటకు ప్రవాహం ఎక్కువవుతున్నది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గోదావరి నీటిమట్టం 41.2 అడుగులుగా ఉన్నది. ప్రస్తుతం నదిలో 8,56,949 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతున్నది. ఎగువతో పాటు పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదిలోకి ప్రవాహం పెరుగుతున్నది.

## నదుల రక్షణ కోసం వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు

న్యూఢిల్లీ, ఆగష్టు 9:సట్లెజ్, బియాస్, రావి, చీనాబ్, జీలం అనే 13 ప్రధాన నదుల పునరుజ్జీవనం కోసం డెహ్రాడూన్‌లోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ, రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (ఐసీఎఫ్ఆర్ఈ ) రూపొందించిన సవివరమైన ప్రాజెక్ట్ నివేదికలను (డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు)కేంద్ర పర్యావరణ, అటవీ ఒ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. లూని, యమునా, మహానది, బ్రహ్మపుత్ర, నర్మద, గోదావరి, కృష్ణా కావేరి అటవీశాఖ ప్రయత్నాల ద్వారా మార్చి, 2022లో ఈ కార్యక్రమం మొదలయింది. ఇందులో చెట్ల పెంపకం, పరీవాహక ప్రాంతంలో నేల తేమ సంరక్షణ పనులు, గ్రీన్ కవర్ కార్బన్‌ను పెంచడానికి నది ముందు అభివృద్ధి వంటి పనులు ఉన్నాయి. బురద, వరదలను తగ్గించడం ఉపాధిని సృష్టించడంతో పాటు భూగర్భ జల మట్టాలను పెంచడమూ ఈ కార్యక్రమంలో భాగం. ఈ పదమూడు డిపిఆర్‌లలో ఐదేళ్లపాటు ప్రతిపాదించిన పనుల కోసం మొత్తం రూ. 19,342.62 కోట్లు అవసరం. ఇందులో నాలుగు ప్రధాన పనులు ఉన్నాయి. ఇవి (ఎ) అటవీ పనుల అమలు, (బి) నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ నేషనల్ కెపాసిటీ డెవలప్‌మెంట్‌ను బలోపేతం చేయడం, (సి) విజయవంతమైన నమూనాల స్కేలింగ్ రెప్లికేషన్‌తో సహా నిర్వహణ దశ, (డి) జాతీయ సమన్వయం అటవీ సంరక్షణ కోసం నది పరిరక్షణ. బహుళ–శాఖల భాగస్వామ్యంతో అమలు కోసం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతో పంచుకోవడం జరిగింది. రాష్ట్ర అటవీ శాఖలు వ్యవసాయ ఒ ఉద్యానవన శాఖ, పట్టణ మునిసిపల్ సంస్థలు, గ్రామీణాభివృద్ధి శాఖ మొదలైన సంబంధిత శాఖలతో కలిసి వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద నిధులు, వనరులతో డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు లను అమలు చేయాలని భావించారు. డిపిఆర్‌ల ప్రకారం నదుల వారీగా పారిశుద్ధ్య ప్రాంతం వివరాలు అనుబంధంలో ఇవ్వబమైనది.

## నిరుపేద కుటుంబాలకు అండగా జిల్లా పోలీస్ బాస్

**భవిష్యత్తులోను అండగా ఉంటామని ధైర్యం చెప్పిన జిల్లా ఎస్పీ , దాతలు టి ఆర్ కె ట్రస్ట్ , వ్యవస్థాపక అధ్యక్షుడు తోట రామ్ కుమార్ ఎన్నారై సత్యం**



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 9: (నేటినిజం ప్రతినిధి): అనాథ పిల్లలకు అండగా నిలిచి మరోసారి తమ గొప్ప మనసును చాటుకున్న జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన ఏనుగంటి దేవరాజు అనే వ్యక్తి బతుకు దెరువు కోసం ఇరాక్ దేశానికి వెళ్లి ప్రమాద వశత్తు వారం రోజుల కిందట మరణించాడు.. అతని భార్య లాస్య మరియు ఇద్దరు పిల్లలు పెద్ద కూతురూ అన్విత 7,చిన్న కూతురు మనస్వి 3 సంవత్సరాలు.తన ఇద్దరి పిల్లలను కుటుంబ పోషణ చూసుకుంటూ కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉంటుంది..అపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్న విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ, మానవతా దృక్పథంతో స్పందించి ×దాతలు టి. ఆర్. కె ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ బాధిత కుటుంబానికి 25,000/–రూపాయల ఆర్థిక సహాయం మరియు ఇరవై అయిదు కేజీల బియ్యం నెలకు సరిపడా సరుకులు ఎన్నారై , రాధారపు సత్యం 10,000/– రూపాయలు× మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో దేవరాజు భార్య లాస్య కు అందజేశారు. అనంతరం వారితో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి అన్ని వేళలా అండగా పోలీస్ యంత్రాంగం ఉంటుందని చెప్పారు..వారి బ్యాంక్ అకౌంట్ నెంబర్ తీసుకొని మిగతా ఎన్నారై లతో మాట్లాడి వారికి ఆర్థిక సహాయం అందేల చూస్తాం అని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో లాస్య కుటుంబ సభ్యులు కొనరావుపేట్ ఎస్.ఐ రమాకాంత్, పల్లిమర్థి గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు




స్వతంత్ర భారత వజ్రోత్యవాలు పురస్కరించుకొని మంగళవారం రాంనగర్‌లో ఉచితంగా జెండాను పంచుతున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌గారు మరియు ముఠా జై సింహా.

# ప్రతి ఒక్కరూ ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలి : ఎమ్మెల్యే వనమా



భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 09 (నేటినిజం ప్రతినిధి) :మంగళవారం కొత్తగూడెం మున్సిపల్ ఆఫీసులో 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, జాతీయ జెండాలు పంపిణీ చేశారు.

ఈ వేడుకలలో ప్రతి ఒక్కరూ పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఆర్డీవో స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ నవీన్, డీఎస్పి వెంకటేశ్వర బాబు, సీఐ సత్యనారాయణ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తాసిల్దార్లు, ఆర్పి లు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలతో కలిసి గాంధీ సినిమాను వీక్షించిన మంత్రి ఎర్రబెల్లి



జనగామ, ఆగష్టు 9: స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల వేడుకలలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జనగామ జిల్లా కేంద్రం దేవి సినిమా టాకీస్‌లో బడి పిల్లల కోసం ఉచితంగా వేసిన గాంధీ సినిమా ప్రదర్శనను ప్రారంభించారు. పిల్లలతో కలిసి కొద్దిసేపు గాంధీ సినిమాను చూశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప నేత గాంధీజీ అన్నారు. ఆయన అత్యంత నిరాడంబరంగా జీవిస్తూనే, అహింస మార్గంలో మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు.గాంధీజీ మార్గం మనందరికి అనుసరణీయమన్నారు.

ఆయన చూపిన దారిలోనే సీఎం కేసీఆర్ గ్రామ స్వరాజ్యాన్ని సాధిస్తున్నారు. మన గ్రామాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని ఆయన పేర్కొన్నారు. పల్లె ప్రగతి సాధించిన ఫలితాలు చాలా గొప్పవన్నారు. మన ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే గొప్పది.

అందరూ ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిస్తున్నాను. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# బ్లాక్ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పీ శరత్ చంద్ర పవార్

వరంగల్, ఆగష్టు 9: జిల్లా పరిధిలో బ్లాక్ దందాలపై పటిష్ట నిఘా ఉంచామని, ఎవరైనా అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పలు మార్లు పట్టుబడినా తీరు మారని నిందితులపై పీడీయాక్ట్ ప్రయోగిస్తామని మానుకోట ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. తొర్రూర్ సబ్ డివిజన్ పరిధిలోని మరిపెడ, తొర్రూర్, పెద్దవంగర పీఎస్‌ల పరిధిలో గడచిన వారం రోజుల్లో వేర్వేరుగా పట్టుబడిన 25 టన్నుల నల్లబెల్లం, 5 క్వింటాళ పటిక, 30 లీటర్ల గుడుంబా, 4.08 టన్నుల పీడీఎస్ బియ్యానికి సంబంధించిన వివరాలను మంగళవారం ఆయన మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో తొర్రూర్ డీఎస్పీ ఏ.రఘుతో కలిసి విలేకరులకు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మరిపెడ పోలీసులు, జిల్లా టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా మరిపెడ మండలంలోని తాళ్ల ఊకల్ పరిధిలోని రూప్‌సింగ్ తండా వద్ద తనిఖీలు చేయగా ఓ లారీలో 12.5కింటాళ్ల (250 బస్తాలు) నల్లబెల్లం, 5 కింటాళ్ల(10 బస్తాలు) పటిక, 30 లీటర్ల గుడుండా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పట్టుబడిన మొత్తం నిషేధిత పదార్థాల విలువ సుమారు రూ.13.06లక్షలు ఉంటుందని, లారీని సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మరిపెడ మండలం చింతలగడ్డ తండాకు చెందిన గుగులోత్ వీరన్న, ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన చల్లా ఉపేందర్, గుడిమళ్ల గ్రామానికి చెందిన తమ్మిశెట్టి రామరాజు, మంగళగూడెం గ్రామానికి చెందిన చట్టా నాగరాజు అనే నలుగురు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూర్ జిల్లా నుంచి ఈ నల్లబెల్లం, పటికను ఖమ్మం మీదుగా తరలిస్తూ మరిపెడలో పలు తండాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. అదే విధంగా తొర్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారంతో తొర్రూర్ పోలీసులు సోమారం గ్రామంలో తనిఖీలు నిర్వహించగా ఓ ఆటోలో సుమారు 10 కింటాల పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తుండగా తొర్రూర్ ఎస్ఐ పట్టుకొని స్వాధీనం చేసుకోవటం జరిగిందని, వీటి విలువ సుమారు రూ.10వేలు ఉంటుందని తెలిపారు. ఈ ఘటనలో చౌదురు మండలం సోమారం గ్రామానికి చెందిన పానుగోటి మనోహర్‌పై కేసు నమోదు చేసి ఆటో సీజ్ చేశామన్నారు. అదే విధంగా పెద్దవంగర పీఎస్ పరిధిలోని చిట్యాల గ్రామంలో తనిఖీలు నిర్వహించగా ఓ ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న 30కింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బియ్యం విలువ సుమారు రూ. 51వేలు ఉంటుందని, ఈ కేసులో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన మాలోత్ సియా, అమర్ సింగ్ తండాకు చెందిన జాటోత్ బిచ్చ, చిట్యాల గ్రామానికి చెందిన వలి పాషాలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ రవాణను చాకచక్యంగా పట్టుకున్న టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రామారావు, మరిపెడ సీఐ ఎన్. సాగర్, తొర్రూర్ సీఐ సత్యనారాయణ, మరిపెడ ఎస్ఐ దూలం పవన్ కుమార్, సంతోష్, పెద్దవంగర ఎస్ఐ రియాజ్ పాషా, సిబ్బందిని అభినందించారు.



# ప్రతి ఒక్కరు జాతీయ భావనను పెంపొందించుకోవాలి : మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్‌నగర్ ఆగష్టు 9: ప్రతి ఒక్కరు జాతీయ భావనను పెంపొందించుకోవాలని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేయడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన తెలిపారు.

వజ్రోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ ఏవీడీ సినిమా థియేటర్‌లో విద్యార్థుల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన గాంధీ సినిమా ప్రదర్శనను ను జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సినిమా తిలకించారు. మోనప్పగుట్టలో ఉన్న జ్ఞాన భారతి ఉన్నత పాఠశాల వద్ద ఇంటింటికీ జాతీయ పతాకాల పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి జెండాలు అందించారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడు తూ..స్వాతంత్ర్య పోరాటం మనం చూడలేదని కానీ అదే స్ఫూర్తితో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ పోరాటం చూశామని తెలిపారు. సీఎం చిన్నప్పటి నుంచే ప్రతి ఒక్కరిలో జాతీయ భావన పెంపొందించుకునాలన్నారు. కులం, మతం పేరిట కొందరు దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని వారు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ వెంకటేశ్వర్లు, అడిషనల్ కలెక్టర్లు తేజస్ నందలాల్ పవార్, సీతారామారావు, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, డీసీసీ వైస్ చైర్మన్ కొరవోని వెంకటయ్య, ప్రముఖ న్యాయవాది ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ ఆదేశాల మేరకు 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన ప్రజలకు తెలిసేలా ఆజాదీ కా గౌరవ యాత్రను ప్రారంభించిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క



ములుగు, ఆగష్టు 9 (నేటినిజం ప్రతినిధి) మంగళవారం అనగా ఈరోజున ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద జిల్లా అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి గారి ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఆజాదీ కా గౌరవ యాత్ర ప్రారంభ కార్యక్రమం నిర్వహించగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి మరియు ములుగు నియోజకవర్గ శాసనసభ్యురాలు దనసరి సీతక్క గారు విచ్చేసి గట్టమ్మ దేవతని దర్శించుకుని 75 కిలోమీటర్ల పాదయాత్రను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీతక్క గారు మాట్లాడుతూ 135 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ, మనకు తెలంగాణ స్వరాష్ట్ర కలను నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ అని, ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకోవడానికి, దాచుకోవడానికి తప్ప పేదల ఆకలి తీర్చేటందుకు సిద్ధంగా లేవని అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో జాతీయ జెండాను ఎగురవేయడానికి నిరాకరించిన బీజేపీ పార్టీ ఇప్పుడు జాతీయ జెండాను వాట్సప్ డీపీ పెట్టుకోమనడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. నిజమైన దేశ భక్తి డీపీలు పెట్టుకోవడంలో ఉండదు. కుల, మత, వర్గ, లింగ వివక్షలు లేకుండా, ఆర్థిక, సామాజిక వివక్షలు కొనసాగకుండా మానవత విలువలతో బ్రతుకుతూ, గౌరవ మర్యాదలతో ప్రతి ఒక్కరు ఉంటే అది నిజమైన దేశ భక్తి అని అన్నారు. 8 ఏండ్ల బీజేపీ పాలనలో ఒక్క విజయవంతమైన సంక్షేమ పథకం లేదు. నోట్ల రద్దుతో నల్ల ధనాన్ని వెనక్కు తీసుకుని వచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేస్తా అని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. జి.ఎస్.టి. ద్వారా మనం తాగే నీరు దగ్గరి నుండి మనం కట్టుకునే బట్ట, చివరకు రాసుకునే పెన్ను, మరియు పెన్సిల్ పై కూడా వేసి పేదవాడి రక్తం తాగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆహార భద్రత చట్టం, భూ సంస్కరణల చట్టం, ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం లాంటి అత్యున్నత పథకాలతో దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటితే ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకుంటూ, తన గుజరాతీ కంపెనీల యజమానులు బ్యాంకు రుణాలను మాఫీ చేయిస్తూ పేద రైతుల దగ్గర మాత్రం పంట రుణాన్ని వసూల్ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు కల్పించి అటవీ హక్కుల చట్టం చేస్తే ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని తొలగించి అటవీ శాఖ అధికారులతో గిరిజనులపై అక్రమ కేసులు బనాయిస్తూ ఆదివాసీలపై కపట ప్రేమలు చూయిస్తున్నారని అన్నారు. ఈ ఎనిమిది ఏండ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యుడు బ్రతకలేని స్థాయికి తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలను, ఆర్.టి.సి. చార్జీలను పెంచి సామాన్యుడిని ఇంకా అధః పాతాళానికి తొక్కేలా చేసిందని అన్నారు. నిర్దిష్ట ప్రణాళిక లేని పథకాలతో, ఆర్థిక స్థితిగతులను అంచనా వేయలేక తెలంగాణ రాష్ట్రం తీవ్ర అప్పుల్లోకి కూరుకుపోయింది అని అన్నారు. దేశంలో కానీ రాష్ట్రంలో కానీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్తుని అంధకారంలోకి నెడుతున్నాయని అన్నారు. ఇంతవరకు ములుగు జిల్లాకు మంజూరు అయిన గిరిజన యూనివర్సిటీ, మెడికల్ కాలేజ్ వెంటనే ప్రారంభించాలని, అలాగే ములుగుకి బస్ డిపో కట్టించాలని, వరదల వలన నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని, ములుగు నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సీఎం కేసీఆర్ ఇస్తానని చెప్పిన నిరుద్యోగ భృతి, ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ, పోడు భూములకు పట్టాలు, రెండు పడకల గదులు, ఇంటికో ఉద్యోగం, కేజీ టూ పీజీ ఉచిత విద్య, ప్రతీ మండలంలో 100 పడకల ఆసుపత్రులు, గిరిజన మరియు మైనారిటీలకు 12% రిజర్వేషన్లు పెంపు లాంటి పథకాలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఇకనైనా మేలుకోండి ప్రజలారా అధికార పార్టీలు ఒకరికి ఒకరు కుమ్మక్కు అయి దోచుకువడానికి ఒకటి దోచుకున్నది దాచుకోవడానికి ఇంకొక పార్టీ అన్నట్లు పాలన చేస్తున్నారు తప్ప ప్రజల కొరకు వారు పరిపాలన చేయట్లేదని ఇప్పటికి అయిన ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, పేదలకు ఇండ్లు ఇచ్చినా, పోడు భూములకు పట్టాలు ఇచ్చిన, పనికి ఆహార భద్రత కల్పించిన, వ్యవసాయం కోసం ఉచిత విద్యుత్ ఇచ్చిన, సబ్సిడీ ఎరువులు మరియు విత్తనాలు ఇచ్చిన, పంట రుణమాఫీ చేసిన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించిన విద్యార్థుల పై చదువుల కొరకు ఫీజ్- రీయింబర్స్‌మెంట్ ఇచ్చిన అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే బాధ్యత మీదే అని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ పాదయాత్ర కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, చల్ల నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మల్లాడి రాంరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా మహిళ అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, కార్మిక సంఘ మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, అనంత రెడ్డి, చిటమట రఘు, మైల జయరాం రెడ్డి, ఎండి.అఫ్సర్ పాషా, వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లు రసపుత్ సీతారాంనాయక్, బండి శ్రీనివాస్, జెడ్పీటీసీ నామా కరం చంద్ గాంధీ, పులాసం పుష్ప లత శ్రీనివాస్,ఎంపీపీ విజయ రూప సింగ్,సువర్ణ పాక సరోజన్ జగ్గారావు, జెడ్పీటీసీ ఈసం రమ సురేష్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి,సహకార సంఘ అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డి, పన్నాల ఎల్లారెడ్డి, పులి సంపత్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళ అధ్యక్షురాళ్ళు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ మరియు సీతక్క అభిమానులు మరియు తదితర నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి : మంత్రి గంగుల



కరీంనగర్ , ఆగష్టు 9: భారత స్వాత్యంత్ర్య సిద్దించి 75 వసంతాలను పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా నిర్వహించుకుంటున్న వజ్రోత్సవాలలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ఇంటింటికి జెండా పంపిణీ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ దేశం గర్వించేలా వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. గడిచిన 75 సంవత్సరాలలో మనదేశం ఎంతో పురోగతిని సాధించిందని అన్నారు. భారత కీర్తి పతాకా దశ దిశల వ్యాప్తి చెందేల అగస్టు 8 నుండి 15 రోజుల పాటు వజ్రోత్సవాలను కుల, మతాలకు అతీతంగా ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

జిల్లాలో 3,08,754 గృహలను గుర్తించడం జరిగిందని, కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 79,953 గృహాలలో ప్రతి ఇంటి పై జెండా రెపరేపాలాడాలని, దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలన్నారు. 75 సంవత్సరాల దేశాభివృద్ధిని, దేశ పురోగతిని, దేశభక్తిని భావితరానికి చాటిచెప్పెలా చూడాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. దేశ పౌరుడిగా ప్రతి ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజాప్రతినిధులకు, అధికారులకు జాతీయజెండాను అందజేశారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్, మేయర్ సిపిలతో కలిసి పట్టణంలోని భగత్ నగర్ లో ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి జాతీయ జెండాను ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ వై సునీల్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి,పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్ జీవీ శ్యాంప్రసాద్ లాల్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు

# కర్నూల్ ను సేఫ్ సిటీగా తీర్చిదిద్దుతాం : ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



అమరావతి, ఆగష్టు 9: నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఆధునిక అధిక నాణ్యత కలిగిన పర్సనల్ కిట్స్ (కౌ బాయ్ టోపీ, చలువ అద్దాలు, విశ్రాంతి చైర్ )లను కర్నూలు ట్రాఫిక్ పోలీసులకు జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్ అందజేశారు. మంగళవారం ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హాజరై మాట్లాడారు. కర్నూలు పట్టణాన్ని సురక్షితమైన నగరంగా తీర్చుదిద్దుతామన్నారు. రాబోయే రోజుల్లో కర్నూలు పట్టణంలో సీసీ కెమెరాలను పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సహకారం కూడా తీసుకుంటామన్నారు. మహానగరాల్లో పని చేస్తున్న ట్రాఫిక్ పోలీసులను స్టడీ చేసి వారితో పాటుగా కర్నూలు ట్రాఫిక్ పోలీసులకు కూడా ఆధునిక అధిక నాణ్యత కలిగిన పోలీసు కిట్స్ ను అందజేశామన్నారు.

64 మంది నుండి 120 మంది వరకు కర్నూలు ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని పెంచడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి 34 ముఖ్యమైన ట్రాఫిక్ పాయింట్లు, ముఖ్యమైన జంక్షన్ లలో హై పవర్ లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ ఎన్ ఫోర్స్ మెంట్ తో పాటు , ట్రాఫిక్ పై అవగాహన కల్పించేవిధంగా చర్యలు చేపట్టామన్నారు. బ్లాక్ స్పాట్స్ ను కూడా గుర్తించామన్నారు. కర్నూలు పట్టణం, శివారు ప్రాంతాలలో అభద్రతా భావం ఉండే ప్రాంతాలలో పోలీసు పెట్రోలింగ్ ను పెంచుతామన్నారు. క్రైమ్ హాట్ స్పాట్స్ పెట్రోలింగ్ ను కూడా పెంచుతామన్నారు. ప్రజల సంరక్షణ కు , మంచి సేవలందించే విధంగా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి. ప్రసాద్, డిఎస్పీలు యుగంధర్ బాబు, కె వి మహేష్, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ట్రాఫిక్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

# కొడంగల్ నియోజకవర్గంలో షర్మిల పాదయాత్ర

హైదరాబాద్, ఆగష్టు 9:ఈరోజు నుండి కొడంగల్ నియోజకవర్గంలో వైస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్ర చేపట్టనున్నారు. మొదటిరోజు కొడంగల్ శివారులోని బండెల ఎల్లమ్మ నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.

రేపు పెద్ద నందిగామ క్రాస్ రోడ్డు నుండి ప్రారంభమై పర్సాపూర్, హస్నాబాద్ మీదుగా, కొత్తగా ఏర్పడ్డ దుద్యాల మండలంలోని దుద్యాల, మరియు లగచర్ల గ్రామ స్టేజి వరకు పాదయాత్ర కొనసాగిస్తారు. గురువారం దుద్యాల మండలం, హకీమ్ పేట్ నుండి ప్రారంభ మై పోలేపల్లి స్టేజి,కోస్గి మండలం లోని సర్దఖాన్ పేట్, కోస్గి, చెన్నారం గ్రామాల మీదుగా యాత్ర కొన సాగి?ముక్తి పాడు చేరిక..వైస్సార్ విగ్రహానికి షర్మిల నివాళులు అర్పిస్తారు.

12వ తేదీన కోస్గి మండలం ముశ్రీఫాలో తిరిగి యాత్ర ప్రారంభమై దౌల్తాబాద్ మండలం లోని సూరాయి పల్లి, బోల్వోని పల్లి, బంటోని బావులు, చల్లాపూర్ వరకు కొనసాగనుండగా.. ఈర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వైస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం ఊరకుంటా, దౌల్తాబాద్ వరకు యాత్ర కొనసాగిస్తారు. ఆగస్టు 13 న తిరిగి దౌల్తాబాద్ మండలం లో యాత్ర ప్రారంభమై పోచమ్మ గడ్డ, ర్యాలకుంట, రామన్న కుంట తండా, తిమ్మారెడ్డి పల్లి క్రాస్ రోడ్డు, గోకఫస్లా బాద్, పోల్కం పల్లి క్రాస్ నంద్యా నాయక్ క్రాస్ రోడ్డు మీదుగా దేవరఫస్ల బాద్ వరకు కొనసాగించనున్నారు. మద్దూర్ మండలం లోని దమగన్ పూర్ లో మాట ముచ్చట్ల తో? నాగిరెడ్డి పల్లి లో ప్రజా ప్రస్థాన యాత్ర ముగించనున్నారు.

# ఈ నెల 21 న ముంబైలో శ్రీవారి ఆలయానికి భూమి పూజ

తిరుపతి, ఆగష్టు 9: ముంబైలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులకు ఈ నెల 21 న భూమి పూజ చేయనున్నారు. ఈ ఆలయాన్ని తిరుపతి, తిరుమల దేవస్థానం నిర్మిస్తున్నది. ఈ ఆలయ నిర్మాణం నిమిత్తం మహారాష్ట్ర ప్రభుత్వం 10 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించింది. ఈ నెల 21 న జరిపే భూమి పూజ కార్యక్రమానికి రావాల్సిందిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులను టీటీడీ ఆహ్వానించింది.

ముంబైలో టీటీడీ నిర్మించతలపెట్టిన శ్రీవారి ఆలయ భూమి పూజ ఈ నెల 21 న ముహూర్తం ఖరారైంది. ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరుతూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఆలయ ఈఓ ఏవీ ధర్మారెడ్డి ఆహ్వాన పత్రం అందజేశారు. ముంబైలో సీఎం , డిప్యూటీ సీఎం లను కలిశారు. టీటీడీ వేద పండితులు షిండే, ఫడ్నవీస్‌కు వేద ఆశీర్వచనం అందించారు. చైర్మన్, ఈఓ శాలువాతో వారిని సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భూమి పూజలో పాల్గొనేందుకు సీఎం, డిప్యూటీ సీఎం ఇద్దరూ సుముఖత వ్యక్తం చేశారని టీటీడీ అధికారులు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం 10 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించింది. రేమండ్స్ కంపెనీ అధినేత గౌతం సింఘానియా ఈ భూమిలో స్వామి వారి ఆలయ నిర్మాణం చేపట్టేందుకు ముందుకు వచ్చారు.

ఆగస్టు 11న డయల్ యువర్ ఈఓ

డయల్ యువర్ ఈఓ కార్యక్రమాన్ని టీటీడీ ఈ నెల 11వ తేదీన నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో ఈ కార్యక్రమం జరుగనున్నది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి అందజేయవచ్చు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే భక్తులు 0877-2263261 నంబరులో సంప్రదించాల్సి ఉంటుందని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది.

దయచేసి గమనించండి..

ఆగస్టు 11 నుంచి 15 వరకు వరుస సెలవుల కారణంగా తిరుమలకు యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భక్తులు దర్శనం, వసతిని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. వారాంతంలో రద్దీ, ఈ నెల 19 వరకు పండగ సెలవులు, పవిత్ర పెరటాసి మాసం కూడా వచ్చే నెల 18 న ప్రారంభం కానున్నది. ఈ దృష్ట్యా వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, శిశువులు ఉన్న తల్లిదండ్రులు అసౌకర్యానికి గురికాకుండా పెరటాసి మాసం తర్వాత తిరుమల తీర్థయాత్రను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.



